


గురువులు

సాయి బాబా

సాయినాథ పూజావిధి






సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు అందించటం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు వారికి గలవు,కనుక వారిని సంప్రదించగలరు.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - **సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)**

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సహస్రాధిక ఉచిత తెలుగు
ఇ - గ్రంధములకు
వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

==========================

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,
మంత్రశాస్త్రాది గ్రంథములకు

మోహన్ పబ్లికేషన్స్,

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి - 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ - ఇండియా.

శ్రీ సాయినాథ పూజావిధి

(సాయి సగుణోపాసన)



వ్యాఖ్యాత, సంకలనకర్త :

ఓం శ్రీ సాయిరామ్ శరణ్

గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహన్‌రావ్ మహరాజ్‌గారి కుమారులు

శ్రీ ఆదిపూడి వేంకటశివసాయిరామ్

ఓం శ్రీసాయిరాం ఆధ్యాత్మిక చైతన్య కేంద్రట్రస్ట్

గుంటూరు

మోహన్ పబ్లికేషన్స్,

కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

COPYRIGHT 2012 RS. 50-00

©ఓం శ్రీ సాయిరాం ఆధ్యాత్మిక చైతన్య కేంద్ర ట్రస్ట్, గుంటూరు.

©OM SRI SAIRAM ADHYATHMIKA CHAITANYA KENDRA TRUST, Guntur.

SRI SAI NADHA PUJA VIDHNAM

(SAI SAGUNOPASANA)

వ్యాఖ్యాత, సంకలనకర్త :

శ్రీ ఆదిపూడి వేంకటశివసాయిరామ్

సహాయకులు : విద్యారణ్యస్వామి మరియు శ్రీస్వామి మధుసూదన సరస్వతి

ప్రచురణ కర్తలు :

ఓం శ్రీసాయిరాం ఆధ్యాత్మిక చైతన్య కేంద్రట్రస్ట్,

గుంటూరు.

Published by :
Executive Trustee

OM SRI SAI RAM ADHYATHMIKA CHAITANAYA KENDRA TRUST

Guntur.

Printed by :

MOHAN PUBLICATION, RAJAHMUNDRY.



శ్రీమత్ : షిరిడిసంవాసం భక్తానం పారిజాతకమ్
త్వాం త్రిమూర్త్యాత్మకమ్ వందే సమర్థం శ్రీసాయి సద్గురుమ్.

శ్రీమంతుడైన షిరిడివాసుడు, భక్తులకు పారిజాత వృక్షము వంటివాడు త్రిమూర్త్యా త్మక స్వరూపుడు అయిన సమర్థ సద్గురు శ్రీ సాయినాథునికి నమస్కార ములు.

–ఆదిపూడి వేంకట శివసాయిరామ్

గత 20 సం॥రాలుగా నిరాటంకముగా శ్రీసాయి తత్త్వ ప్రచారం చేస్తున్న ఏకైక మాసపత్రిక

స్థాపితం : 1985

(ఏమీ నిన్నుపేక్షింతునా?)



ఓమ్ శ్రీ సాయిరామ్

శ్రీ సాయిబాబా తత్త్వ ప్రచార మాసపత్రిక

వ్యవస్థాపకులు : గురుదేవులు శ్రీ ఆదిపూడి మోహనరావు మహరాజ్‌గారు

గౌరవ సంపాదకులు : శ్రీమతి ఆదిపూడి దుర్గాంబ మోహనరావు గారు

డా॥ ఆదిపూడి సాయిరామ్‌గారి గౌరవ సంపాదకత్వంలో...

మీకు పరిచయం కలిగిన శ్రీసాయి భక్తుల చిరునామాలు ఒకపోస్టు కార్డుపై వ్రాసి ఈ క్రింది అడ్రస్‌కు పంపించినచో వారికి "ఓం శ్రీసాయిరామ్" మాసపత్రిక ఉచితంగా పంపబడును.

శాశ్వతనిధి సభ్యులకు విన్నపము

పోషకులు : 1. రూ. 1,116/– కట్టినవారికి 36 గ్రంథములు (చిన్నవి) పోస్టుద్వారా అందజేయబడును. 2. అంతేకాక వారి ఫోటో కృతజ్ఞతతో ప్రచురించ బడును.

రాజపోషకులు : 1. రూ. 2,116/– కట్టినవారికి 48 గ్రంథములు (చిన్నవి) పోస్టు ద్వారా అందజేయ బడును. 2. అంతేగాక వారి కుటుంబసభ్యులు ముగ్గురువి జాతక ములు పరిశీలించి జాతకచక్రములు మరియు పరహార క్రియలు ఉచితముగా అందజేయబడును. వారి ఫోటో కృతజ్ఞతతో ప్రచురించబడును.

మహారాజపోషకులు :1.రూ. 3,116/– కట్టినవారికి 63 గ్రంథములు (చిన్నవి) పోస్టు ద్వారా అందజేయబడును. 2. అంతేగాక వారి కుంటుంబసభ్యులు 5గురివి జాతక ములు పరిశీలించి జాతకచక్రములు మరియు పరిహారక్రియలు ఉచితముగా అందజేయబడును. వారి ఫోటో కృత జ్ఞతతో ప్రచురించ బడును.

జీవిత సభ్యత్వం : రూ. 540/– మాసపత్రికకు ఒకసారి రుసుము చెల్లించినవారికి శ్రీసాయి సచ్చరిత్ర, శ్రీ గురుచరిత్ర (బైండులు) ఉచితముగా అందజేయబడును.

ఇందులో : శ్రీ సాయిబాబా సందేశములు, కీర్తనలు, పద్యములు – శ్రీ సాయినాథుని గూర్చి పరిశోధనాత్మక వ్యాసములు–మహాత్ముల, యోగుల, అవధూతల, సిద్ధపురుషులచరిత్రలు, వారి లీలలు–శ్రీసాయి అష్టోత్తర శతనామ భావార్థము–శ్రీదత్తాత్రేయ అవతార పరంపర లీలలు–పాఠకుల స్పందన–పుణ్యక్షేత్రముల ప్రాశస్త్యం మరియు పండుగల ప్రాధాన్యత –ఆధ్యాత్మిక సందేహములకు "సాయిప్రశ్న" ద్వారా స్వామి మధుసూదన సరస్వతి గారి సమాధానములు–పాఠకులకు "మాప్రశ్న" ఉత్తమమైన జవాబుకు బహుమతి–ప్రత్యక్షముగా శ్రీసాయిని సేవించిన భక్తుల అనుభవములు –సమాధి అనంతరము శ్రీ సాయిలీలలు – ఈ నెలలోని పండుగలు – ధ్యానము,పూజ, జపము, యోగము మొదలగు సాధనా పద్ధతులపై వ్యాసములు–ప్రశ్నావళి–శ్రీసాయి భక్త శిఖామణుల పరిచయము. ఇంకా ఎన్నో విశేషాంశము లతో ప్రతినెలా వెలువడుతుంది. శ్రీ సాయిభక్తులు చదివి ఆనందం పొందవలసినది.


చందా వివరములు : సంవత్సరచందారూ. 54/-2 సంవత్సర చందా రూ. 100/-జీవిత చందారూ. 540/- (5వాయిదాలలో చెల్లించవచ్చును)

సభ్యులుగా చేరండి! చేర్పించండి !!

దయచేసి తమ చందాలు ఎం.ఓ.ద్వారాగానిలేదా డి.డి.ద్వారాగానిపంపించవలెను.

కె.రామకోటేశ్వరరావు, కార్యదర్శి, 4-7-84, కొరిటెపాడు, **గుంటూరు-7.**


ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్రీ సాయిబాబా ఏకాదశ సూత్రములు

1. శిరిడీ ప్రవేశమే సర్వదుఃఖ పరిహారము.
2. ఆర్తులైన నేమి నిరుపేదలైన నేమి ద్వారకామాయి. ప్రవేశమొనరించినంతనే సుఖసంపదలు పొందగలరు.
3. ఈ భౌతిక రక్షణ నా సమాధినుండియే వెలువడుచుండును.
4. నా భక్తులకు రక్షణ నా సమాధినుండియే వెలువడుచుండును.
5. నా సమాధినుండియే నా మనుష్య శరీరము మాట్లాడును.
6. నన్నాశ్రయించిన వారిని శరణుజొచ్చిన వారిని రక్షించుటయే నా కర్తవ్యము
7. నా యెందవరికి దృష్టియో వారియందే నా కటాక్షము.
8. మీ భారములను నా పై పడవేయుడు. నేను మోసెదను.
9. నా సహాయముగాని, నా సలహానుగాని, కోరిన తక్షన మొసంగ సంసిద్ధుడను.
10. నా భక్తుల యింట 'లేమి'యను శబ్ధమే పొడసూపదు.
11. నా సమాధి నుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును.

విషయసూచిక



MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

షిరిడీలో ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు సమాధి మందిరము తెరువగానే వినిపించే మూడు పాటలు ఇక్కడ యివ్వబడ్డాయి. ఈ పాటలు పూర్తి అయిన తరువాత సరిగ్గా 5గం॥ 15 ని॥లకు కాకడ హారతి ప్రారంభమౌతుంది.

1. ఉఠా ఉఠా సకళజనా
భాసీస్మరా గజాననా
గౌరీ హరాచ నందన
గజవదనా గణపతీ
ఉఠా ఉఠా సకళజనా
ధ్యాని అఙని సుఖమూర్తీ
స్తవనకరా యే కే చిత్తీ
తూదే ఈనఙ్జాన మూర్తీ
మోక్ష సుఖ సోర్ఖూ – ళో ॥ఉఠా॥

జోనిజ భక్తాం సాదాతా
వంద్య సురవరా సమస్తా
త్యాసి ధ్యాతా భవభయ చింత
విఘ్నవాతా నివారీ ॥ఉఠా॥

తూహ సుఖాచ సాగర
శ్రీగణరాజ మోరేశ్వర
భావ వినవితో గిరిధారా
భక్తద్యాతా హోనీ ॥ఉఠా॥

భాసీస్మరా గజాననా
గౌరీ హరాచ నందన
గజవదనా గణపతీ ॥ఉఠా॥

2. ఘనాశ్యామ సుందరా...
ఘనాశ్యామ సుందరా శ్రీధరా
అరుణోదయ ఝాలా
ఉఠి లవకరి, వనమాలీ – వనమాలీ
ఉఠి లవకరి వనమాలీ
ఉదయా చరీ, మిత్ర, అలా॥ఘనా॥
ఆ ఆ ఆ
ఆనందకందా ప్రభాతధారీ
ఉఠి శరణీ రాశీ
ఉఠి శరణీ రాశీ
పాహి ధార క్షీరపాత్ర ఘేవుని
ధేను హంభరతే
లక్షితాతి వాసురేహరీ
ధీనోస్తన పాణాలా
ఉఠిలవకరి, వనమాలీ–వనమాలీ
ఉఠిలవకరి వనమాలీ
ఉదయా చళీ మిత్ర ఆలా ॥ఘనా॥
సాయంకాలే ఏకే మేళి
ద్విజగణ అవఘే వృక్షీ
అరుణోదయ హోతాచౌడాలి
శరావయా పక్షీ
ప్రభాతకాలీ ఉఠులీ సాగరీ తీర్థప్రద లక్షీ
కరుణి సడా సమార్జన గోపీ
కుంభగేవుని కుక్షీ
యమునా జళాసీ జాసీముకుంద
యమునా జళాసీ జాసీముకుంద
దధ్యోదన భక్షీ
ఘనాశ్యామ సుందరా శ్రీధరా
అరుణోదయ ఝాలా ॥ఘనా॥

3. ఓం జయ జగదీశహరే
స్వామి జయ జగదీశ హరే
భక్తజనోంకే సంకట్ దాసు
జనోంకే సంకట్ క్షణమే దూర్కరే
॥ఓం జయ॥
జో ధ్యావేఫల్‌పావే–దుఃఖబిన్‌సేమన్‌కా
స్వామిదుఃఖ్‌బిన్‌సే మన్‌కా
సుఖ సంపతి ఘర్ అవే(2) కష్టమిటేతన్‌కా
॥ఓం జయ॥
మాతాపితా తుమ్‌మేరె–శరణపడుమైకిస్‌కీ
స్వామి శరణ పడుమై కిస్‌కీ
తుమ్ బిన ఔర్ న దూజా
ప్రభు బీన ఔర్ నదూజా ఆశకరూమే కిస్‌కీ
తుమ్ పూరణ్ పరమాత్మాతుమ్అంతర్యామీ
స్వామి తుమ్ అంతర్యామీ
పరబ్రహ్మ పరమేశ్వర(2)
తుమ్ సబకే స్వామి ॥ఓంజయ॥
తుమ్ కరుణాకే సాగర్–తుమ్‌పాలన కరతా
స్వామి తుమ్ పాలనకరతా
మై మూరఖ్ కల్‌కామి ॥ఓంజయ॥
మై సేవక్ తుమెస్వామి
కృపాకరో భర్‌తా ॥ఓంజయ॥
తుమ్ హో ఏక్ ఆగోచర్ –సబ్‌కే ప్రాణపతీ
స్వామి సబ్‌కే ప్రాణపతి
కిస్‌విధ్‌మిలూ దయామయి (2)
తుమ్‌కో మై కుమతీ
దీనబంధు దుఃఖి హరతా తుమే రక్షక్‌మేరే
స్వామి తుమ్ ఠాకూర్ మేరే
అపనే హాథ్ బఢావో (2)
ద్వార్‌పడాతేరే
విషయ్‌వికార్ మిటావో పాప్‌హరోదేవా
స్వామి పాప్‌హరో దేవా
శ్రద్ధాభక్తి బఢావో(2)సంతన్‌కీ సేవా॥ఓం
తన్‌మన్ ధన్ సబ్ హై తేరా
స్వామి సబ్‌కుచ్ హై తేరా
స్వామి సబ్‌కుచ్ హై తేరా
తేరా తురుఝుకో అర్పణ్ (2)
క్యాలాగే మేరా ॥ఓంజయ॥

గోదావర్యా ప్రవాహో విలసతి
యుదుదక్ పార్శ్వతోయోజనైకమ్
ప్రాదుర్భూత్వాత్మ భూత్యానిషజనిత
మహె శిలధీక్షేత్రధామ్ని సర్వజాతీయ
వృందై ర్వివిధ జనపదాదాగతై స్తుయ
మానః పూర్ణబ్రహ్మైన సాక్షాద్వి
జయంతి భువనం పావయన్
సాయినాథః॥

గోదావరి నది ప్రవాహమునకు ఉత్తర భాగమున 8మైళ్ళ దూరములో శిలధి (శిరిడీ) అను క్షేత్రమున ఆత్మైశ్వర్యముతో, సర్వ జ్ఞానులచేత, వివిధ భక్తులచేత స్తుతింప బడుచున్న పూర్ణ బ్రహ్మ స్వరూపుడగు శ్రీ సాయినాథుడు సాక్షాత్కరించి (ఉద్భవించి) భూమండలమును పావనము చేయుచున్నాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

కాకడ హారతి

(ఉదయం గం.5-15 ని.లకు దీపము, అగరవత్తులు వెలిగించి వెన్న నివేదన చేసి 5 వత్తులతో హారతి ఇవ్వాలి.)

1. జోడూ నియాకరచరణి ఠేవిలామాథా
 పరిసావీ వినంతీ మాఝీ పండరీనాథా 1
 అసోనసో భావాఆలో- తూఝియాఠాయా
 కృపాదృష్టిపాహే మజకడే-సద్గురూరాయా 2
 అఖండిత అసావేఐసే - వాటతేపాయీ
 సాండునీ సంకోచ్‌ఠావ్ - థోడాసాదేయీ 3
 తుకాహ్మణే దేవామాఝీ వేడీవాకుడీ
 నామే భవపాశ్ హాతి - ఆపుల్యాతోడీ 4

తాత్పర్యము : 1. చేతులు జోడించి నీ పాపపద్మములపై నా శిరముంచాను. ఓ మహాప్రభూ! నా ఆనతి విను. 2. నేను భక్తుడను కానేమో! నీ వద్ద చేరాను. సద్గురు మహారాజా! నీ కరుణా దృష్టితో చూడు. 3. నీ మృదు పాదసేవనే కోరినాడను సందియమందక నీ మనసున నాకు శాశ్వత స్థానమును కల్పింపుము. 4. తుకారా రము కోరిన విధముగా నీ నామస్మరణను గావింపలేని నా లోటును సహించి నన్ను పాపపాశము నుండి విడిపింపుము.

2. ఉఠాపాండురంగా ఆతా ప్రభాత సమయో పాతలా।
 వైష్ణవాంచా మేళా గరుడ-పారీ దాటలా॥ 1
 గరూడాపారా పాసునీ మహా ద్వారా పర్యంతా।
 సురవరాంచీ మాందీ ఉభీ జోడూని హాత్ 2
 శుకసనకాదిక నారదతుంబర భక్తాంచ్యాకోటీ
 త్రిశూలఢమరూ ఘేఉని ఉభా గిరిజేచాపతీ 3
 కలియుగీచా భక్తానామా ఉభాకీర్తనీ
 పాఠీమాగే ఉభీడోలా లావునియాజనీ 4

తాత్పర్యము : 1. పాండురంగా! నిద్దుర లే! తెల్లవారు సమయమయ్యెను. శ్రీ విష్ణు భక్తులు గరుడ ధ్వజము వద్ద నిలిచి యున్నారు. 2. దేవతా పెద్దలు గరుడ ధ్వజము నుండి మహాద్వారము వరకు హస్తములు ముకుళించి నీ సందర్శనము కొరకు నిలిచి యున్నారు. 3. సకసనందనాది నారదతుంబుర భక్తబృందం త్రిశూల ఢమరములు ధరించి, గిరిజేశుడు వేచియున్నారు. 4. కలియుగ మహాభక్తుడు శ్రీ నామదేవుడు నిన్ను స్తుతించుచున్నాడు. నీ పాదసేవకు జవాబాయీ నీ సందర్శనాభిలాషతో వేచియేయున్నది.

3. ఉఠా ఉఠా శ్రీసాయినాథగురుచరణకమల దావా
 ఆధివ్యాధి భవతాప వారునీ తారా జడజీవా 1
 గేలీతుహ్మా సోడు నియాభవ తమర రజనీవిలయా
 పరిహీ అజ్ఞానాసీ తమచీ భులవియోగమాయా 2
 శక్తిన అహ్మాయత్కించిత్‌హీ తిజలాసారాయా
 తుహ్మీచ్ తీతేసారుని దావా ముఖజనతారాయా 3
 భో సాయినాథ్ మహారాజ్ భవ తిమిరనాశకరవీ
 అజ్ఞానీ అహ్మీకితి తవ వర్ణావీతవథోరవీ 4
 తీవర్ణితాభా గలే బహువదనిశేష విధికవీ
 సకృపహోఉని మహిమాతుమచా తుహ్మీచవదవావా 5
 ఆదివ్యాధిభవ తాపవారుని తారాజడజీవా
 ఉఠా ఉఠా శ్రీసాయినాథ గురుచరణకమలదావా
 ఆదివ్యాధిభవ తాపవారుని తారాజడజీవా
 భక్తమనీసద్భావ ధరునిజే తుహ్మాఅనుసరలే
 ద్యాయాస్తవతే దర్శనతుమచే ద్వారి ఉబేలే 6
 ద్యానస్థా తుహ్మాస పాహునీ మన అముచేఘూలే
 పరితద్వచనామృత ప్రాశాయా ఆతుర తేఝూలే 7
 ఉఘడునీనేత్రకమలా దీనబంధూరమాకాంతా
 పాహిబాకృపాదృష్టీ బాలకాజసీ మాతా 8
 రంజవీమధురవాణీ హరితాప్ సాయినాథా
 అహ్మీచ్ అపులేకరియాస్తవతుజకష్టవితోదేవా 9
 సహనకరిశిలె ఐకువిద్యావీ భేట్ కృష్ణదావా 10
 ఉఠా ఉఠా శ్రీసాయినాథ్ గురుచరణకమలదావా
 ఆదివ్యాధి భవతాపవారుని తారాజడజీవా

తాత్పర్యము : లెమ్ము! లెమ్ము శ్రీ సాయిబాబా సద్గురు నీ పాదపద్మ, సందర్శన మమ్ము మందమతులమగు ఆధివ్యాధి దారిద్ర్య బాధితుల రక్షింపుము. 2. పుట్టువులను గాఢాంధకారము నిన్ను చేరదు. జ్ఞానహీనులమగు మేము మాయలో పడియున్నాము. 3. దానిని మేము అనుభవింపలేము పరమ పావనమగు నీ ముఖసందర్శన భాగ్యము గలిగించి మమ్మెల్ల రక్షింపుము. 4. కోటిసూర్య తేజోమూర్తివగు నీవు అజ్ఞానాంధ కారాన్ని అడగించి. నీ పాదభక్తి మాకు ప్రసాదింపుము. 5. వేయి ముఖములు గలిగిన ఆదిశేషుడే నిన్ను వర్ణించలేడు. నీ మహామహిమ మేమెట్లు నుతించగలము? 6. నీ మహా భక్తబృందము నీ దర్శనము కొరకు ద్వారము వద్ద వేచియున్నారు. 7. ధ్యానయోగంలో నున్న మిమ్ము గని మా హృదయములు ఆనందమందుచున్నవి. తమ వాక్యామృతమును గ్రోల ఆత్రత పడుచున్నది. 8. దీనబంధూ! రమానాథా! నీ నేత్ర పద్మములు తెరచి మాతృప్రేమతో మమ్ము గనుము. 9. మధురవాణితో సంతాన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

తాపము పోగొట్టుము. నిన్ను మేము కష్టపరుచుచున్నాము. 10. సహనభావమున ఈ కృష్ణుని దీనాలాపములు విని నీ దర్శనభాగ్య మొనరింపుము.

4. ఉఠా పాండురంగా ఆతా - దర్శనద్యాసకళా

ఝూలా అరుణోదయాసరలీ-నిద్రేచెవేళా 1
సంతసాధూమునీ అవఘే ఝూలేతీగోళా
సోడాశేజే సుఖ్ ఆతా బహుజాముఖకమలా 2
రంగమండపే మహాద్వారీ ఝూలీసేదాటీ
మనఉ తావీళరూప పహావయాదృష్టీ 3
రాయిారఖుమాబాయి తుహ్మయేఊద్యాదయా
శేజే హాలవునీ జాగే కరాదేవరాయా 4
గరూడ హనుమంత ఉభే పాహతీవాట్
స్వర్గీచే సురవరఘే ఉని ఆలేభోభాట్ 5
ఝూలే ముక్త ద్వారా లాభ్ ఝూలారోకడా
విష్ణుదాస్ నామ ఉభా ఘే ఉనికాకడా 6

తాత్పర్యము : ఓ పాండురంగా! నీ నిద్దుర విడిచి, నీ దివ్యమంగళ విగ్రహ దర్శన మొసంగుము. సూర్యోదయమైనది. 2. సాధు సంతుమునులు నీ కొరకు వేచియున్నారు. నీ సుఖనిద్ర వీడి తమ దివ్య సందర్శనమిమ్ము. 3. ద్వారరంగ మండపమున ఉన్న మా హృదయాలు తమ దర్శనమునకు పరితపించుచున్నది. 4. ఓ రాణి రఖుమాబాయి దయతో నీవైనా రంగని మేల్కొలుపు, నిద్రవిడిచి లేవయ్యా! శ్రీదేవా! గరుడదు, హనుమ నీ దర్శనానికి చూచుచుండె. 5. సురలోకములోని సురలు హారతి తెచ్చినారు. విష్ణుదాసు నామాకాడగ హారతిపెట్టి నిలిచిరి.

5. ఘేఉనియా పంచారతీ కరూబాబాసీ ఆరతీ

ఉఠాఉఠాహో బాంధవ ఓవాళూ హరమాధవ
కరూనియా స్థిరామన పాహుగంభీరాహేధ్యాన
కృష్ణనాథా దత్తసాయా జడోచిత్త తుఝేపాయా.

తాత్పర్యము : 1. సాయిబాబా! నీ పంచారతి సమర్పింతును. 2. బంధువులారా! వేగము లేచిరండి! సాయాఈలక్ష్మీ సతికి హారతి నిద్దాం. 3. తిరమగు హృదయమున ధ్యానింతము. 4. సాయి కృష్ణా! సాయా దత్తేశా! నీ పాదమ్ములు మా మనస్సులలో ఎల్లవేళలా నిలుచుగాక.

కాకడ ఆరతీ కరీతో! సాయినాథ దేవా
చిన్మయరూప దాఖవీ ఘే ఉని! బాలకలఘు సేవా ॥కా॥

6. కామక్రోధమదమత్సర ఆటుని కాకడాకేలా

వైరాగ్యాచే తూప్‌కాఢునీ మీతో బిజవీలా
సాయినాథగురు భక్తి జ్వలినే తోమీపేటవిలా
తద్వృత్తీ జాళునీ గురునే ప్రకాశపాడిలా

ద్వైతతమానాసునీమిళవీ తత్స్వరూపి జీవా
చిన్మయరూపదాఖవీ ఘేఉనిబాలకలఘు సేవా
కాకడ ఆరతీకరీతో సాయినాథ దేవా
చిన్మయారూపదాఖవీ ఘే ఉని బాలకలఘుసేవా
భూ ఖేచర వ్యాపూనీ అవఘే హృత్కమలీరాహసీ
తోచీ దత్తదేవ శిరిడీ రాహుని పావసీ
రాహునియేధే అన్యస్థహి తూ భక్తాస్తవధావసీ
నిరసుని యా సంకటాదాసా అనుభవ దావీసీ
నకలేత్వల్లీ లాహీకోణ్యా దేవావా మానవా
చిన్మయరూపదాఖవీ ఘే ఉని బాలకలఘుసేవా
కాకడ ఆరతీకరీతో సాయినాథ దేవా
చిన్మయరూదాఖవీ ఘే ఉని బాలకలఘుసేవా
త్వదృశ్యదుందుభినేసారే అంబర్ హే కోందలే
సగుణమూర్తీ పాహణ్యా ఆతుర జనశిరిడీఆలే।
ప్రాశుని తద్వచనామృత అముచేదేహబాన్ హరఫలే
సోడునియాదురభిమాన మానస త్వచ్చరణి వాహిలే
కృపాకరునీ సాయిమావులే దానపదరిఘ్యావా
చిన్నయరూపదాఖవీ ఘే ఉని బాలకలఘు సేవా
కాకడా ఆరతీకరితో సాయినాథ దేవా
చిన్మయ రూపదాఖవీ ఘే ఉని బాలకలఘు సేవా.

తాత్పర్యము : 1. శ్రీ సాయినాథా! కాగడా ఆరతి పట్టేమా. 2. పిల్లవాని సేవనుపొంది చిన్యయరూపా దర్శనమిమ్మా! 3. కామక్రోధాదులు గల మనస్సు తమ హారతికి వత్తిగ చేసి, విరిగనేతితో తడిపి శ్రీ ఆసయిాశ్వరుభక్తిజ్యోతిని వెలిగించి ఆ రూపంలో వెలుగే గురువై యెప్పెను. 4. ద్వైతభావ చీకటి నశించి జీవుడు దేవుడయ్యెను. 5. భూమిని, గగనాన హృదయపద్మముల నీవూ నిలిచినావు. నీవే దత్తాత్రేయుడవు. శిరిడిలో ఉండి అందరిని అలరించుచున్నారు. 6. నీ విచ్చుటనే వశింప అనేక దేశముల నుండి భక్తజనులు పరుగు పరుగును వచ్చుచుండెను. నీ పాదభక్తుల సమస్త బాధలు తొలగించి అనుభవమున నీవు నిరూపించుచున్నావు. నీవంటి మనిషి దేవతా రూపున వేరొకరు లేనేలేరు. 7. నీ దివ్యస్వరూపము దర్శించుటకు ఎంతో దూరము నుండి భక్తులు శిరిడి వచ్చారు. నీ అమృత వాక్కులు విని, వారి దేహములనే మరచిరి. 9. అభిమానాలు విడిచి,నీ పాదపద్మములనే ధ్యానిస్తున్నారు. 10. దాసుల, భక్తుల, మమ్మునను గ్రహించి జేకొమ్ము.

భక్తీచియా పోటీబోధ్ కాకడ జ్యోతీ
పంచప్రాణజీవే భావే ఓవాళూ ఆరతీ
ఓవాళూ ఆరతీమాఝ్యా పండరీనాథా మాఝ్యాసాయినాథా
దోనీ కరజోడునిచరణీ ఠేవిలామాథా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

కాయమహిమా వర్ణూ ఆతా సాంగణేకీతీ
కోటిబ్రహ్మ హత్యముఖ పాహతా జాతీ
రాయీరఖుమాబాయీ ఉభ్యా దోఘీదోబాహీ
మయూరపింఛ చామరేడాళితి సాయీంచ ఠాయి.
తుకాహ్మణే దీపఘే ఉని ఉన్మనీతశోభా
విఠేవరీ ఉబాదిసే లావణ్యా గాభా

తాత్పర్యము : పండిన నిండిన భక్తితో గల మానసము నీ హరతిని తిలకించు చున్నాము. 2. పంచప్రాణములు గల మా జీవభావనయే ఆరతిగా నీకు అర్పించు చున్నాము. 3. శ్రీ పండరి నాథా! నీకు ఆరతీ! శ్రీసాయీశ్వరా! నీకు హారతి, 4. నా హస్తములు ముకుళించి నా శిరము నీ పాదపద్మముల వద్ద వుంచుచున్నాను. 5. నీ దివ్య మహామహిమను నేనేమని వర్ణింపగలను? 6. నీ మహాతేజోముఖ సందర్శన భాగ్యము వలన శతకోటి బ్రహ్మహత్యా పాపములు నశించును. 7. రాణి రుక్మాబాయీ మయూర ఫించము, వింజామరలతో రెండు వైపులా నిలిచి వీచోపులిచ్చుచున్నారు.

ఉఠాసాదుసంతసాదా ఆపులాలే హితా
జాఈల్‌జాఈల్ హానరదేహ మగకైచా భగవంత 1
ఉఠోనియా పహాటేబాబా ఉభా అసేవీటే
చరణతయాంచేగోమటీ అమృత దృష్టీ అవలోకా 2
ఉఠాఉఠాహోవేగేసీచలా జఊరాఉళాసీ
జలతిలపాతకాన్‌చ్యారాశీ కాకడ ఆరతిదేఖిలియా 3
జాగేకరారుక్మిణీవరా దేవ అహేనిజసురాన్‌త
వేగేలింబలోణ్‌కరా-దృష్టి హో ఈల్ తయాసీ
దారీబాజంత్రీ వాజతీ ఢోలు ఢమామే గర్జతీ
హోతసేకాకడారతి మఝ్యా సద్గురు రాయచీ
సింహనాథ శంఖ బేరి ఆనందహోతోమహాద్వారీ
కేశవరాజ విఠేవరీ నామాచరణ వందితో.

తాత్పర్యము : సజ్జన సాధువులారా! లేవండి? హితవుకొనండి. 2. ఈ దేహము అతి తొందరగా నశించును హేభగవాన్ తరువాత తరుణోపాయము ఎలాగ? 3. ప్రాతః కాలాన లేచి విఠలుని చరణములు పట్టండి. అతని అమృత దృష్టిని గాంచండి. 4. లేవండి! లేవండి! తొందరగా శ్రీ సాయీనాథుని దివ్యాలయానికి పోవుదము. 5. ఆ కాగడా హారతి పట్టిన సర్వపాపాలూ పోవును. 6. ఓ రుక్మిణీపతీ నిద్దురవీడు, నీవే సమస్త దేవతలకూ దేవుడవు. తొందరగా దిష్టితీయించుకొమ్ము. లేకున్న నీకు దృష్టి దోషం కలుగును. 8. అదిగో! మహాద్వారమున బాజా భజంత్రీలు మ్రోగుచున్నవి. 9. మా గురుదేవుని కదిగో హారతి పట్టుచున్నారు. 10. శంఖములు నీ మహాద్వారమము దరి పూరింపబడి మహానందము నిచ్చుచుండెను. 11. కేశవరూప విఠలుని పాదపద్మములకు నాముడు వందన లర్పించుచుండెను.

సాయినాథ గురుమాఝే ఆయీ

మజలా ఠావా ద్యావాపాయీ
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై
దత్తరాజ గురుమాఝే ఆయీ
మజలా ఠావా ద్యావాపాయీ
సాయినాథ గురుమాఝే ఆయీ
మజలా ఠావా ద్యావాపాయీ

(2సార్లు ప్రదక్షిణ చేయవలెను)

తాత్పర్యము: నా మాతృదేవివైన శ్రీ సాయీగురూ! తమ పాదముల ధరి నాకాశ్రయము కల్పింపుము. నా మాతవగు శ్రీ దత్తాత్రేయా! నాకు నీ పాదకమలముల ధరి ఆశ్రయమిప్పింపుము.

ప్రభాత సమయీనభా శుభ రవీ ప్రభాపాకలీ
స్మరే గురు సదా అశాసమయీత్యాఛళే నాకలీ
హ్మణోనికరజోడునీకరు అతాగురూ ప్రార్థనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 1
తమా నిరసి భానుహాగురుహి నాసి అజ్ఞానతా
పరంతుగురు చీకరీ నరవిహీకదీ సామ్యతా
పున్హాతిమిర జన్మఘే గురుకృపేని అజ్ఞానా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 2
రవి ప్రగటహో ఉని త్వరితఘాల వీ ఆలసా
తసాగురుహిసోడవీ సకల దుష్కృతీ లాలసా
హరోని అభిమానహీ జడవి తత్పదీభావనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 3
గురూసి ఉపమాదిసేవిధి హరీ హరాంచీఉణీ
కుఠోని మగ్ ఏఇతీ కవని యా ఉగీపాహూణి.
తుఝీచ ఉపమాతులాబరవిశోభతే సజ్జనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 4
సమాధి ఉతరోనియా గురుచలామశీదీకడే
త్వదీయ వచనోక్తితీ మధుర వారితీసాకడే
అజాతరిపు సద్గురో అఖిల పాతకా భంజనా
సమర్థ గురుసాయినాథపుర వీ మనోవాసనా 5
అహోసుసమయాసియా గురు ఉఠోనియా బైసలే
విలోకుని పదాశ్రితా తదియ ఆపదే నాసిలే
ఆసాసుహిత కారియా జగతికోణిహీ అన్యనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 6
అసేబహుతశాహణా పరినజ్యాగురూంచీకృపా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

నతత్త్వహిత త్యాకళేకరితసే రికామ్యా గపా
జరీగురుపదాధరనీసుదృడ భక్తినేతోమనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 7
గురోవినతి మీకరీ హృదయ మందిరీ యాబసా
సమస్త జగ్‌హే గురుస్వరూపచి రసోమానసా
గడోసతత సత్కృతీయతిహిదే జగత్పావనా
సమర్థ గురుసాయినాథ పురవీ మనోవాసనా 8

తాత్పర్యము : ప్రాతఃకాలమున గగనాన శుభమగు సూర్యతేజము వెలుగుచున్నది. ఈ సమయమున సద్గురు నామస్మరణ మొనరించినవారినికలి రక్కసుడు బాధింపడు. అందుచేత కరములు మోడ్చి గురువును తలుస్తాను. సమర్థుడా! సాయీశ్వరా! నా హృదయ కోరికలు తీర్చుము. 2. రవి అంధకారమును అణచునట్లు గురుదేవుడు అజ్ఞాన చీకటిని పారద్రోలును ఐనా గురువును రవితో పోల్చరాదు. సూర్యుడు పోగొట్టిన అంధకారము మరల వచ్చును. గురుకటాక్షం వలన పోయిన అజ్ఞానాంధకారము మాత్రము తిరిగిరాదు. 3. ఉదయ భాస్కరుడు చీకటిని పోగొట్టును. అలాగే దుర్మార్గ ప్రవృత్తిని గురుదేవుడు పారద్రోలును. దురభిమానము నశింపజేసి మన మనస్సులను అతని పాదపద్మముల దరినే ఉంచుతాము. 4. గురువుతో హరిహర బ్రహ్మల పోల్చుట తగదు. మరి పోల్చదగినవారు ఎవ్వరు కలరు? శ్రీ సాయినాథా! నీకు నీవేసాటి. గొప్పవారు నిన్ను స్తుతించెదరు. 5. గురుదేవా! నీవు సమాధినుండి మసీదులో దర్శనమిచ్చి నీ అమృత వాక్కులతో మా సర్వ బాధలూ నివారించు అజాతశాత్రవా! మా పాపములన్నీ పారద్రోలును. 6. అదిగో! సద్గురువు లేచి కూర్చుండెను. ఆహాహా! ఎంత మధురమైన సమయు? వారుతన పాదయుగమును పట్టినవారి సర్వాపదలూ పారద్రోలుదురు. యిలా చేసినవారీ జగమున నున్నారు. 7. ఎంతగొప్పవాడైనా గురుకృప నందక యుండిన వాని జీవితము వృథా! గురుకృపా పరతంత్రుడు కానివాడు స్వయంగా తానేదీ పొందలేడు. నా గుండెలో గుడికట్టితిని. తమరు అందులో నివసించండి. సర్వజగమూ గురువే అను భావము నా బుద్ధితో నిలపండి. నేనెప్పుడూ పరమపావన సత్కార్యము లొనర్పగల బుద్ధి నాకివ్వండి.

11. ప్రమేయా అష్టకాశీఫడుని గురువరా ప్రార్థితీజేప్రభాతి
త్యాఁచేచిత్తాసిదేతో అఖిలహరునియా భ్రాంతిమీనిత్యశాంతి
ఐసే హేసాయినాధేకథునీ సుచవిలే జేవియాబాలకాశీ
తేవిత్యాకృష్ణపాయీ నముని సవినయే అర్పితో అష్టకాశీ
శ్రీసచ్ఛిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కి జై

తాత్పర్యము : ఈ బాలకృష్ణుడు యీ అష్టక రచన చేసి భక్తితో వారి పాద పద్మములకు సమర్పించినపుడు దీని నెవరు ప్రాతఃకాలమున భక్తితో కీర్తించి ప్రార్థించెదరో అట్టివారి మనోభ్రాంతులన్నియు తొలగించి నిత్యనిత్య శాంతిని ప్రసాదిస్తానని అభయమిచ్చిరి.

12. సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకాపాలన్ కరనా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకాపాలన్ కరనా
జానాతుమనే జగత్ప్రసారా సబహీఝూట్‌జమానా
జానాతుమనే జగత్ప్రసారా సబహీఝూట్‌జమానా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకా పాలన్‌కరనా
సాయిరహమ్ నజర్‌కరనా బచ్చోంకా పాలన్‌కరనా
మై అంధాహూబందా ఆపకాముఝుసే ప్రభుదిఖలానా
మై అంధాహూబందా ఆపకాముఝుసే ప్రభుదిఖలానా
సాయి రహమ్‌నజర్‌కరనా బచ్చోంకా పాలన్ కరనా
సాయి రహమ్‌నజర్‌కరనా బచ్చోంకా పాలన్ కరనా
దాసగణూకహే అబ్‌క్యాబోలూ థక్‌గయీమేరీరసనా
దాసగణూకహే అబ్‌క్యాబోలూ థక్‌గయీమేరీరసనా
సాయిరహమ్ నజర్‌కరనాబచ్చోంకా పాలన కరనా
సాయిరహమ్ నజర్‌కరనాబచ్చోంకా పాలన కరనా

తాత్పర్యము: ప్రభూ తమరు మా మీద కరుణా కటాక్షములుంచవలెను. మీ సంతానమగు మమ్ము పరిపాలించాలి. ఓ సర్వాంతర్యామీ! ఈజగమంతా సత్యము తమకు తెలియును. (2సార్లు) మరేమి మాట్లాడగలను? నావాక్కు మూగపడింది. అనుచుండె నీ దాసుడు (2సార్లు).

రామ్ నజర్‌కరో, అబ్‌మోరేసాయీ
తుమబీన నహిముఝే మాబాప్‌భాయీ - రామ్ నజర్‌కరో
మై అందాహూ బందా తుహ్మారా-మై అందాహూ బందా తుహ్మారా
మైనాజానూ, మైనాజానూ-మైనాజానూ - అల్లాఇలాహి
రామ్‌నజర్ కరో రామ్ నజర్ కరో అబ్‌మేరా సాయీ
తుమబీన నహిముఝే మాబాప్‌భాయీ - రామ్ నజర్‌కరో
రామ్‌నజర్ కరో రామ్ నజర్ కరో
ఖాలీ జమానా మైనే గమాయా మైనే గమాయా
సాథీఆఖిర్‌కా సాథీఆఖిర్ఆ-సాదీకాఖిర్ కా కియానకోయీ
రామ్ నజర్ కరో రామ్ నజర్ కరో అభ్ మోరే సాయీ
తుమబిన నహి ముఝే మాబాప్ భాయీ
రామ్ నజర్ కరో రామ్ నజర్ కరో
అప్‌నేమస్‌జిద్‌కా జాడూగనూహై
అప్‌నేమస్‌జిద్‌కా జాడూగనూహై
మాలిక్ హమారే మాలిక్ హమారే
మాలిక్ హమారే - తుమ్ బాబాసాయీ
రామ్‌నజర్‌కరో రామ్‌నజర్‌కరోఅబ్‌మే నేసాయీ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

తుమబిననహి ముఝేమాబాప్ భాయిా

రాహమ్ నజర్ కరో రహమ్‌నజర్‌కరో

తాత్పర్యము: నా శ్రీ సాయీశ్వరా! వెంటనే తమ కరుణాదృష్టిని నాపై బరపుము. తండ్రీ, సోదరులూ, నాకు నీవే (2సార్లు) నేను అజ్ఞానిని నీదాసుడను. అల్లాహ్= దేవుడు ఇలాహి=సత్యము, నాకివేమీ తెలియవు. నా జీవితమంతయూ వ్యర్ధం చేసికొన్నాను. నీవుతప్ప నాకు తోడు చివరవరకూ యెవరూ లేరు. ఈదాస భక్తుడు మీ మసీదును తుడిచిన చీపురుకట్ట మాత్రమే శ్రీ సాయిగురూ! నీవే నా ప్రభువువు.

14. తుజకాయదేఉ సావళ్య మీభాయాతరియో

తుజకాయదేఉ సద్గురు మీభాయాతరియో

మీదుబళి బటిక నామ్యా చిజాణ శ్రీహరీ

మీదుబళి బటిక నామ్యా చిజాణ శ్రీహరీ

ఉచ్ఛిష్ఠ తులాదేణేహి గోష్ట నాబరి యో

ఉచ్ఛిష్ఠ తులాదేణేహి గోష్టనాబరి

తూ జగన్నాథ్ తుజచే కశీరేభాకరి

తూ జగన్నాథ్ తుజచే కశీరేభాకరి

నకో అంతమదీయా పాహూ సఖ్యాభగవంతా శ్రీకాంతా

మద్యాహ్నరాత్రి ఉలటోనిగే లిహి ఆతా అణచిత్తా

జహో ఈల్ తుఝూరేకాకడా కిరా ఉళతరియో

జహో ఈల్ తుఝూరేకాకడా కిరా ఉళతరి

అణతీల్ భక్త నైవేద్యహి నానాపరి-అణతీల్‌భక్త నైవేద్యహి నానాపరీ

తుజకాయదేఉ మీభాయా తరియో

తుజకాయదేఉ సద్గురు మీభాయా తరీ

మీదుబళి బటిక నామ్యాచి జాణ శ్రీహరీ

మీదుబళి బటిక నామ్యాచి జాణ శ్రీహరీ.

తాత్పర్యము: ఓ కృష్ణా! నీకు తినుటకు నేనేమి యీయగలను? శ్రీ నారాయణా! నేను యేశక్తిలేని దాసుడనని తెలుసును నీకు. ఎంగిలి చేసిన ఓగిరము నీకు తగునా? నీవో గజదేకమూర్తివి. నీకీ రొట్టెనేనెలా సమర్పణ చేయుట? హే ఈశ్వరా! లక్ష్మీనారాయణా! సగము రాత్రి గతించి హారతిపట్టే సమయ మాసన్నమైనది. నింక నీ భక్తులు నీకు మధురపదార్థము లెన్నో సమర్పింపగలరు.

శ్రీసద్గురు బాబాసాయీ హో-శ్రీసద్గురు బాబాసాయీ

తుజవాచుని ఆశ్రయనాహీభూతలీ-తుజవాచుని ఆశ్రయనాహీభూతలీ

మీ పాపిపతితధీమంతా-మీ పాపిపతితధీమంతా

తారణేమలా గురునాథా ఝుడకరీ-తారణేమలా సాయినాథా ఝుడకరీ

తూశాంతిక్షమేచామేరూ-తూశాంతిక్షమేచామేరూ

తుమి భవార్ణ వీచేతారూ గురువరా

తుమి భవార్ణ వీచేతారు గురువరా

గురువరామజసి పామరా అతా ఉద్ధరా

త్వరితలవలాహీ త్వరిత లవలాహీ

మీబుడతో భవభయడోహీ ఉద్ధరా

మీబుడతో భవభయ డోహీ ఉద్ధరా

శ్రీసద్గురు బాబాసాయీ హో-శ్రీసద్గురు బాబాసాయీ

తుజవాచుని ఆశ్రయ నాహీ భూతలీ

తుజవాచుని ఆశ్రయ నాహీ భూతలీ

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ

రాజాధిరాజయోగిరాజ పరబ్రహ్మ సాయినాథ్ మహరాజ్

(పుష్పములు చల్లవలెను.)

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై

తాత్పర్యము: శ్రీ సద్గురుబాబా! నాకీ ధరణిలో వేరెవ్వరూ నీవుగాక లేనేలేరు. నేను పాపాత్ముడను. మూఢుడను. అట్టి నన్ను రక్షించుటకు ఎంతమాత్రము ఆలస్యము చేయకుము మీరు శాంతి క్షమాగుణ సంపన్నులు, నన్నీ విపత్సముద్రంనుండి దాటింపుము. ఓ గురుదేవా! నా గురుసాయీ! ఏమీ తెలియని నన్ను ఈ క్షణముననే రక్షింపుము. భవమను నూతిలో మునుగు నాకు రక్షణ కల్పింపుము.

(కాకడ ఆరతి సమాప్తము)

మంగళ స్నానము (అభిషేకము)

సమయము 6-00 గం. ఉదయము

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై

ఆచమ్య ప్రాణానాచమ్య శుభతిథౌ శ్రీ సద్గురు

సాయినాథమూర్తి మంగళస్నానాభిషేక పూజాంచ కరిష్యే।

ఓం గణానాంత్వా గణపతి గుం హవామహే

కవిం కవీనాముప వశ్రవస్తవమ్॥

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత

ఆనః శృణువన్నూతిభిః సీదసాదనమ్

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శ్రీ గణపతి అథర్వ శీర్షమ్

MOHANPUBLICATIONS.COM

శాంతి పాఠః

ఓం భద్రం కర్ణేభిశ్శృణుయామ దేవాః।
భద్రం పశ్యేమాక్షభిర్య జత్రాః। స్థిరైరంగైస్తుష్టుం వాగ్ం సస్తనూభిః।
వ్యశేమదేవహితం యుదాయుః।
స్వస్తిక ఇంద్రో వృద్ధశ్రవా । స్వస్తిన పూషా విశ్వవేదాః
స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః। స్వస్తినో బృహస్పతిర్దధాతు॥
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తా. ఓం ఓ దేవతలారా! శుభకరమైన విషయాలనే మా చెవులతో విందుముగాక. శుభకరమైన దృశ్యాలే మాకు కనబడునుగాక.దృఢమైన అంగాలు కలిగి, సుస్థిరమైన శరీర దారుఢ్యముకలిగి, మాకు అనుగ్రహించబడిన జీవితకాలమంతా మేము మిమ్ము స్తుతిస్తూ ఆనందించుదుముగాక. సర్వజ్ఞుడైన ఆదిత్యుడు, దేవతలందరు మమ్ము అనుగ్రహింతురుగాక. దుష్టులను దండించే గరుడుడు, వేవగురువైన బృహస్పతి మాకు యోగక్షేమాలనిత్తురుగాక.

ఓం లం నమస్తే గణపతయే త్వమేవ ప్రత్యక్షం
తత్త్వమసి । త్వమేవ కేవలం కర్తాఽసి,త్వమేవ కేవలంధర్తాఽసి।
త్వమేవ కేవలం హర్తాఽసి। త్వమేవసర్వం ఖల్విదం బ్రహ్మాసి
త్వం సాక్షాదాత్మాసి నిత్యం ॥

తా. ఓం కార స్వరూపుడవు. భూతత్వ స్వరూపుడవైన ఓ గణపతి! నీకు నమస్కారము 'లం' పృథ్వీ తత్త్వబీజం. యోగశాస్త్రంలో మూలాధార చక్రంలో ఈ బీజం ఉన్నట్లు దీనికి అధిష్టాన దేవత గణపతి అని వివరించబడింది. అందుకే ఈ బీజంతో నమస్కరించడం జరిగింది.) స్వామీ నీవే "తత్త్వమసి" మహావాక్యానివి.

(సామవేదంలోని ఈ మహావాక్యం అర్థము. తత్=అది, త్వం=నీవు, అసి=అయి ఉన్నావు. ఇది ఉపదేశ వాక్యం-సద్గురువు ఆ పరమ తత్వం నీవే అయి ఉన్నావు. అజ్ఞానం వల్ల నిన్ను నువ్వు జీవుడిగా భావించుకుంటున్నావు అంటూ ఉపదేశిస్తాడు అటువంటి ఈ జ్ఞానమే గణపతి) ఓ గణపతీ! నీవే కర్తవు (సృష్టికర్తవైన బ్రహ్మావు) నీవే ధర్తవు (ధరించి, భరించి పోషించే విష్ణువువు) నీవే హర్తవు (అన్ని లయం చేసే రుద్రుడివి.) ఇది-ఇది అంటూ సూచించబడే సమస్త సృష్టివినీవే స్వామీ. అహం (నేను) అని సూచించబడే ఆత్మవుకూడా నీవే.

ఋతం వచ్మి సత్యం వచ్మి

తా. నేను నిజం చెబుతున్నాను. నేను సత్యమే పలుకుతున్నాను. (ఇది మూడు లోకాలలోనూ నిరూపించబడిన సత్యం)

అవ త్వం మామ్ అవవక్తారమ్
అవ శ్రోతారం అవదాతారం
అవధాతారమ్ అవానూచానమవశిష్యమ్

తా. నీవు నన్ను రక్షించు, వక్తను, వినేవాడిని, ధ్యానించేవాడిని రక్షించు. శ్రోత్రియుడు బ్రహ్మనిష్ఠుడు అయిన గురువును, అతడి శిష్యుడిని రక్షించు.

అవపశ్చాత్తాన్ అవపురస్తాత్
అవోత్తరాత్తాత్ అవ దక్షిణాత్తాత్
అవచోర్ధ్వాత్తాత్ అవాధరాత్తాత్
సర్వతో మాం పాహి పాహి సమంతాత్

తా. తూర్పు నుండి, పడమటి నుండి, ఉత్తరంనుండి, దక్షిణం నుండి పైనుండి క్రింది నుండి, అన్నివైపుల నుండి నన్ను నిరంతరం సమానంగా కాపాడు.

త్వం వాఙ్మయశ్చిన్మయః
త్వమానంద మయస్త్వం బ్రహ్మమయః।
త్వం సచ్చిదానందాఽ ద్వితీయోఽ ఽసి
త్వం ప్రత్యక్షం బ్రహ్మాఽసి। త్వం జ్ఞానమయో విజ్ఞానమయోఽసి॥

తా. నీవు వాఙ్మయ స్వరూపుడవు (జ్ఞానస్వరూపుడవు) నీవు చిన్మయ స్వరూపుడవు (విజ్ఞానమయ స్వరూపుడవు), నీవు ఆనందమయ స్వరూపుడవు, నీవు పరబ్రహ్మ స్వరూపుడవు (అంతటా వ్యాపించినవాడవు) నీవు సచ్చిదానంద స్వరూపుడవు (అంతటా వ్యాపించినవాడవు) నీవు సచ్చిదానంద స్వరూపుడవు (సగుణ స్వరూపుడైన నీకు నిర్గుణస్వరూపమైన సచ్చిదానందానికి అభిన్నత్వం ఉంది అంటే తేడా లేదు) నీవే ప్రత్యక్ష బ్రహ్మ స్వరూపుడవు, నీవే జ్ఞానస్వరూపుడవు (సద్గురు ఉపదేశం వల్ల కలిగే జ్ఞానానికి) నీవే విజ్ఞాన స్వరూపుడవు (ధ్యానంలో మల,విక్షేప, ఆవరణలు తొలగగా కలిగే ప్రత్యక్ష జ్ఞానం కూడా నీ స్వరూపమే.)

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

సర్వం జగదిదం త్వత్తో జాయతే
సర్వం జగదిదం త్వత్తస్తిష్ఠతి
సర్వం జగదిదం త్వయిలయమేష్యతి
సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి
త్వం భూమి రాపోఽనలోఽనిలోనభః
త్వం చత్వారి వాక్పదాని ।

తా. సమస్త ప్రపంచం నీ నుండే ఉద్భవిస్తున్నది (పుడుతున్నది) నీలోనే అది నిలిచి ఉంటోంది (సృష్టికి ఆధారం నీవే), నీలోనే అది మళ్లీ లయమౌతూ కర్మ సంస్కారాలకు చేతనత్వం ఇచ్చి ఈ ప్రపంచంలో ఆయా జీవులు ప్రవర్తించేలా చేస్తున్నది నీవే. భూమి, నీవు, అగ్ని, వాయువు, ఆకాశంగా పిలవబడే పంచభూతాలు నీ స్వరూపమే. పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ (ఆలోచన రూపంలో ఉండే వాక్స్థితి, ఆలోచనను స్పష్టంగా చూడగల వాక్స్థితి, చూడగలిగిన వాక్కుకు భాషను వెతుకుతున్న స్థితి, భాషగాప్రకటమౌతున్న వాక్కు) ఈ నాలుగూ నీవే.

త్వం గుణత్రయాతీతః త్వం అవస్థాత్రయాతీతః
త్వం దేహత్రయాతీతః త్వం కాలత్రయాతీతః
త్వం మూలాధారే స్థితోఽసి నిత్యమ్
త్వం శక్తి త్రయాత్మకః త్వాం యోగినో ధ్యాయంతి నిత్యం
త్వం బ్రహ్మ త్వం విష్ణు స్త్వం రుద్రస్త్వం వాయుస్త్వతమ్ ।
సూర్యస్త్వం చంద్రమాస్త్వం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥

తా. నీవు మూడు గుణాలకు (సం, రజస్సు, తమస్సులకు) అతీతుడవు. నీవు అవస్థలనన్నింటికి (జాగ్రత్ అనే మెలుకువ, స్వప్నంగా పిలవబడే కల, సుషుప్తి అని చెప్పబడే నిద్ర, తురీయంగా వర్ణించబడే ధ్యానస్థితికి) అతీతుడవు. నీవు మూడు శరీరాలకు (స్థూలంగా కనిపించే ఈ శరీరం, దీనిని కదిలించే అంతఃకరణ మనే మనస్సు, మనస్సు ఏర్పడటానికి కారణమైన సంస్కారాలకు) అతీతుడవు. నీవు మూలాధార చక్రంలో ఎల్లప్పుడు నిలిచి ఉంటావు. నీవు మూడు శక్తులకు (ఇచ్ఛాశక్తి అని పిలవబడే కోరిక, అది చేయడానికి కావలసిన జ్ఞానమనే శక్తి, అది చేసే క్రియా శక్తులకు) అతీతుడవు (ఈ మూడింటినీ కలిగించేవాడవు) యోగులందరూ నిత్యం నిన్ను ధ్యానిస్తూ ఉంటారు. నీవే సృష్టికర్తవైన బ్రహ్మవు, నీవే పోషక కర్తవైన నారాయణుడవు, నీవే లయకర్తవైన రుద్రుడవు, నీవే వాయువువు, నీవే సూర్యుడవు, నీవే చంద్రుడవు, బ్రహ్మలోకము, భూలోకము, భువర్లోకము, సువర్ణలోకము కూడా నీవే.

గణాదీన్ పూర్వముచ్చార్య వర్ణాదీన్ తదనంతరమ్
అనుస్వారః పరతరః అర్ధేందు లసితం తథా,

తారేణ రుద్ధం ఏతత్తవ మనుస్వరూపమ్
గకారః పూర్వరూపమ్ అకారో మధ్యమ రూపమ్
అనుస్వారశ్చాంత్య రూపం బిందు రుత్తర రూపమ్
నాదస్సంధానం సంహితాసంధిః సైషా గాణేశీ విద్యా
గణక ఋషిః నృచృద్గాయత్రీ ఛందః
శ్రీమహాగణపతిర్దేవతా ఓం గం గణపతయే నమః॥

తా. ముందు గణాలనుచ్చరించాలి. తరువాత అకారాది క్షకారాంత వర్ణాలను ఉచ్చరించాలి. తరువాత సున్నాను ఆ తరువాత అర్ధచంద్రాన్ని, మళ్లీ ఓంకారాన్ని ఉచ్చరించాలి. 'గ'కారం ముందు రూపం, 'అ'కారం మధ్య రూపం తరువాత సున్న అంత్యరూపం (గ్+అ+ం) ఇలా చేస్తే "గం" అవుతుంది. దీనికి ఓం చేర్చాలి. అక్షరాలతో సంధించాలి అప్పుడు "గణపతయే" అవుతుంది. ఇదే నీ మంత్రస్వరూపం. ఇదే గణేశ విద్య (గాణేశీ విద్య అని పాఠాంతరం, స్త్రీ రూపంలో గణపతిని అర్చించే సంప్రదాయం ఉన్న కారణాన ఇలాంటి పాఠాంతరం ఉండవచ్చు.)

ఈవిద్యకు ఋషి "గణకుడు" నిచృద్గాయత్రీ ఛందస్సు, శ్రీమహాగణపతి దేవత (ఓం గం ఓం గణపతయే నమః)

ఏకదంతాయ విద్మహే । వక్రతుండాయ ధీమహి ।
తన్నోదంతిః ప్రచోదయాత్ ॥

తా. గణేశ గాయత్రిని వివరిస్తున్నారు. "ఏకదంతుని తెలుసుకుంటున్నాము వంకర తొండము వానిని ధ్యానిస్తున్నాము. అటువంటి పరబ్రహ్మస్వరూపుడైన గణపతి మమ్ము (సత్కర్మలలో) ప్రేరేపించుగాక!"

ఏకదంతం చతు(ర్హస్తం) పాశ మంకుశ ధారిణమ్
రదంచ వరదం హస్తైర్బిభ్రాణం మూషకధ్వజమ్
రక్తం లంబోదరం శూర్పసుకర్ణం రక్తవాససమ్
రక్తగంధానుప్తాంగం రక్తపుష్పైస్సు పూజితమ్
భక్తానుకంపినం దేవం జగత్కారణ మచ్యుతమ్
ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరమ్
ఏవం ధ్యాయతి యో నిత్యం సయోగీ యోగినాం వరః॥

తా. గణపతి స్వరూపాన్ని ధ్యానించే విధానం చెప్పబడుతోంది. ఏకదంతుడైన గణపతి ఒక చేతిలో పాశము మరొక చేతిలో అంకుశము ధరించి, మిగిలిన రెండు చేతులతో అభయవరద ముద్రలను ప్రదర్శిస్తూ నాలుగు చేతులు గలవాడై, ఎలుక ధ్వజాన్ని ధరించినవాడై, రక్తవర్ణుడై, పెద్దపొట్టగలవాడై, చాటలలాంటి చెవులు గలవాడై, ఎఱ్ఱటి వస్త్రాలు ధరించినవాడై, శరీరాన్నంతా రక్తచందనాన్ని పులుముకొన్నవాడై, భక్తులచేత ఎఱ్ఱటి పూలచే పూజింపబడేవాడై, భక్తులపై కరుణగలవాడై, జగత్తు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

పుట్టుకకు కారణమైనవాడై, నాశరహితుడు పరబ్రహ్మస్వరూపుడు, సృష్టికి ముందు కూడా ఉన్నవాడు అయిన గణపతిని ధ్యానించే యోగి యోగులందరిలోనూ శ్రేష్ఠుడు.

ఓం నమో వ్రాతపతయే నమో గణపతయే
నమః ప్రమథపతయే
నమస్తే అస్తు లంబోదరాయ ఏకదంతాయ విఘ్నవినాశినే
శివసుతాయ వరదమూర్తయే నమోనమః॥

తా. సమూహపతికి నమస్కారః, గణాలపతికి నమస్కారం, ప్రమథగణాల పతికి నమస్కారము, స్వామీ నీకు నమస్కారం, లంబోదరుడవైన, ఏకదంతుడవైన, విఘ్నాలను నాశనం చేసేవాడవైన, శివతనయుడవైన, అభయ వరదానము ఇచ్చే ఓ స్వామీ ! నీకు నమస్కారము.

ఫలశ్రుతి

ఏత దథర్వశీర్షం యోఽధీతే
సబ్రహ్మభూయాయ కల్పతే
సపంచమహాపాపాత్ ప్రముచ్యతే ।
స సర్వత్ర స్సుఖమేధతే
స సర్వ విఘ్నైర్న బాధ్యతే

తా. ఎవరైతే ఈ గణపతి అథర్వణ శీర్షాన్ని పారాయణం చేస్తారో వారు బ్రహ్మత్వం పొందడానికి అర్హులౌతారు. అతడిని విఘ్నాలేవీ బాధించవు. అతడు సర్వ సుఖాలు పొందుతాడు. అతు పంచమహాపాతకాల నుండి, ఉపపాతకాల నుండి ముక్తుడౌతాడు.

సాయమధీయానః దివసకృతం పాపం నాశయతి
ప్రాత రధీయానో రాత్రికృతం పాపం నాశయతి
సాయం ప్రాతః ప్రయుంజానః పాపోఽపాపో భవతి
సర్వత్రాధీయానోఽపవిఘ్నో భవతి
ధర్మార్థ కామమోక్షాంశ్చ విందతి

తా. సాయంకాలం పారాయణం చేస్తే పగలు చేసిన పాపాలు, ఉదయం పారాయణం చేస్తే రాత్రి చేసిన పాపాలు నశిస్తాయి. రెండుపూటలూ పారాయణం చేసేవారికి సమస్త పాపాలు అంతమౌతాయి. నిరంతరం పారాయణం చేసేవారికి విఘ్నాలే కలగవు. ధర్మ అర్థ కామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయి.

ఇతమథర్వ శీర్షమశిష్యాయ నదేయమ్
యో యది మోహాద్దాస్యతి స పాపీయాన్ భవతి

తా. ఈ అథర్వణ శీర్షాన్ని శిష్యులు కానివారికి ఇవ్వరాదు. ధన, కీర్తి వ్యామోహాలతో ఎవరైనా అలాచేస్తే అతడు పాపాత్ముడౌతాడు.

సహస్రావర్తనాత్ యం యం కామ మధీతే
తంతమనేన సాధయేత్ ॥

తా. ఏయే కోరికలతో వెయ్యిసార్లు ఈ అథర్వణ శీర్షాన్ని ఎవరు పారాయణం చేస్తారో వారికి ఆయా కోరికలు తీరుతాయి.

అనేన గణపతి మభిషించతి స వాగ్మీ భవతి

తా. ఈ అథర్వణ శీర్షంతో గణపతిని అభిషేకించిన వారికి వాక్చాతుర్యం లభిస్తుంది.

చతుర్థ్యా మనశ్నన్ జపతి స విద్యావాన్ భవతి
ఇత్యథర్వ శీర్ష వాక్యం

తా. చవితి రోజున ఉపవసించి జపించినవాడు విద్యావంతుడౌతాడు ఇది అథర్వణ శీర్షవాక్యం.

బ్రహ్మాద్యాచరణం విద్యాత్ న బిభేతి కదాచనేతి ॥

తా. ఈ బ్రహ్మవిద్యను ఆచరించేవాడు ఎప్పుడూ దేనికీ భయపడడు.

యో దూర్వాంకురై ర్యజతి స వైశ్రవణోపమో భవతి

తా. గరికపోచలతో హవనం చేసినవాడు కుబేరుడంతటి ఐశ్వర్యవంతుడౌతాడు.

యోలాజై ర్యజతి సయశోవాన్ భవతి
సమేధావాన్ భవతి

తా. వడ్ల పేలాలతో హవనం చేసినవాడు యశస్సు, కీర్తిని పొందుతాడు మేధావంతుడౌతాడు.

యో మోదక సహస్రేణ యజతి
సవాంఛిత ఫల మవాప్నోతి

తా. ఎవరైతే వెయ్యి ఉండ్రాళ్లతో హవనం చేస్తారో (పూజిస్తారో) వారు కోరుకున్న కోరికలు సిద్ధిస్తాయి. సౌఖ్యాన్ని పొందుతారు.

యస్సాజ్యసమిద్భిర్యజతే స సర్వం లభతే స సర్వం లభతే ॥

తా. ఎవరు నెయ్యి, సమిధలతో హవనం చేస్తారో వారు సమస్తము పొందగలరు.

అష్టౌ బ్రాహ్మణాన్ సమ్యక్ గ్రాహ యిత్వా
సూర్య వర్చ స్వీ భవతి

తా. అష్టగణపతుల రూపంలో ఎవరైతే ఎనిమిది మంది బ్రాహ్మణులను సన్మానిస్తారో వారు సూర్య తేజస్సును పొందుతారు.

సూర్య గ్రహణే మహానద్యాం ప్రతిమాసన్నిధౌవా
జప్త్వా సిద్ధమంత్రో భవతి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

తా. సూర్యగ్రహణ సమయంలో నదీతీరంలో గణపతి ప్రతిమ ముందు పారాయణం చేస్తే మంత్రసిద్ధి కలగుతుంది.

మహావిఘ్నాత్ప్రముచ్యతే మహాదోషాత్ ప్రముచ్యతే ।

మహాప్రత్య వాయాత్ ప్రముచ్యతే ససర్వ విద్భవతి ససర్వ విద్భవతి

య ఏవం వేద ఇత్యు పనిషత్॥ ఓం శాంతిః శాంతిః శాంతిః

తా. మహావిఘ్నాలు తొలగిపోతాయి. మహాదోషాలు అంతమౌతాయి. ప్రత్యవాయ దోషాలు తొలగి పోతాయి. అతడు అన్నీ తెలిసిన వాడౌతాడు. అతడు సర్వజ్ఞుడౌతాడు. ఈ విధంగా ఈ అథర్వణీయ గణపతి ఉపనిషత్తును తెలుసుకోండి.

పురుష సూక్తమ్



శాంతి పాఠః

ఓం తచ్ఛం యో రావృణీ మహే॥ గాతుం యజ్ఞాయ॥ గాతుం యజ్ఞపతయే । దైవీ స్వస్తిరస్తునః॥ స్వస్తిర్మానుషేభ్యః॥ ఊర్ధ్వం జిగాతు భేషజమ్॥ శంనో అస్తుద్విపదే॥ శం చతుష్పదే॥ ఓం శాంతి శ్శాంతి శాంతిః॥

MOHANPUBLICATIONS.COM

తా. శాంతిపాఠం : అరుణకేతుకమనే కర్మ మాకు అనుకూలం అవడం కొరకు మేము ప్రార్థిస్తున్నాము. దాని వల్లమాకు ప్రాప్తించిన రోగాలు ఉపశమించుగాక. రాబోయే దుర్గుతలు నివారించబడుగాక. ఈ అరుణకేతుక యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగడానికి ప్రార్థిస్తున్నాము. యజమానికి అనుకూల ఫలప్రాప్తి కొరకు ప్రార్థిస్తు నన్నాము. దేవతలు మాకు క్షేమాన్ని కలుగనిత్తురుగాక. మా సంతానానికి (లేదా శిష్యులకు) క్షేమం కలుగుగాక. మా సంతానం, పశువులు సుఖము పొందుదురుగాక. మాకు సర్వారిష్టాలు తొలగిపోవునుగాక.

సహస్రశీర్షా పురుషః॥ సహస్రాక్ష స్సహస్రపాత్॥
సభూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠద్దశాఙ్గులమ్ ।
పురుష ఏవేదగ్ం సర్వమ్ । య ద్భూతమ్ యచ్చ భవ్యమ్ ॥
ఉతామృతత్వస్యేశానః । యదన్నేనాతిరోహతి । ఏతావానస్య
మహిమా॥ అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః॥

తా. నిర్గుణుడు, నిరాకారుడు అయిన పరమాత్మకు వేరుగా ఉపాధి (శరీరం) లేదు. కనుక సర్వవ్యాపి అయిన ఆయనను వేదం వేలకొద్ది తలలు, కండ్లు గలవాడిగా వర్ణిస్తోంది. జీవులందరిలోనూ వ్యాపించి ఉన్నాడు కనుక, అన్ని జీవుల తలలు ఆయనవే. ఆయన బ్రహ్మాండం లోపల బయట అంతా వ్యాపించి ఉన్నాడు. సృష్టి మొత్తం ఉండేది ఆకాశంలోనే, ఆయన వాకాశం కన్నా సూక్ష్మమై దానికి కూడా ఆధారమౌతున్నాడు. అన్నింటికీ అవకాశం ఇచ్చేది ఆకాశమైతే ఆకాశానికే అవకాశం

ఇచ్చేవాడు ఆయన. సర్వవ్యాపి అయిన ఆయన మరొక పది అంగుళాలు పెరిగాడు. అగ్ని అంతటా ఉన్నప్పటికి మథించిన (రాపిడి పెట్టిన) చోటి నుంచే అదిప్రకట మౌతుంది. అలాగే పరమాత్మ అంతటా ఉన్నప్పటికీ పది అంగుళాల హృదయకుహం లోనే ఆయనను వెతకాలి. సృష్టి, దేశమే కాక కాలం మీద మనసుకు కూడా ఆయన సాక్షి, ఆధారమైనవాడు కనుక అన్ని కాలాలలోనూ ఉన్న సృష్టి ఆయన స్వరూపమే, ఈయన అమృతత్వానికి అధీశ్వరుడు. తనయొక్క ఈ కారణావస్థకు అతీతుడై అన్నంగా ఆయన సృష్టిని పోషిస్తున్నాడు. కానీ ఇది ఆయనకు కల్పితమే. ఈ జగదా వతస్థకు మించి ఆయన ఇంకా అధికుడైనాడు.

పాదో౽స్య విశ్వాభూతాని । త్రిపాదస్యామృతందివి ।

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదో౽స్యేహాభవాత్పునః॥

తతో విష్వఙ్వ్య క్రామత్॥ సాశనానశనే అభి । తస్మాద్విరాడజాయత ।

విరాజో అధి పూరుషః॥ సజాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మథోపురః॥

తా. సమస్త సృష్టి ఆయనలోని నాలుగవ భాగం నుండి పుట్టింది. తక్కిన మూడు భాగాలు దేశకాలాతీతయై ప్రకాశరూపమై అమృతమై ఉన్నవి. పుట్టుక మరణాలకు కట్టుబడి ఉండే దేహాలకన్నా అతీతంగా ఉండి ఆ గుణాలు అంటకుండా ఉన్నాడు. ముందు చెప్పిన నాలుగవ భాగం మాత్రం, మాయతో చేరి సృష్టి,స్థితి, సంహారం చేస్తోంది. సర్వవ్యాపకమైన ఈ నాలుగవ భాగం నుండి విరాట్ పురుషుడు ఉత్పన్నమైనాడు. ఆ విరాట్ పురుషుడే భూమి మొదలైన సృష్టి చేశాడు. ఆయనే అనేక రూపాలు ధరించి భూమి మీద ఉండటం మొదలు పెట్టాడు.

యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞమతన్వత ।
వసన్తో అస్యాసీదాజ్యమ్ గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః॥
సప్తాస్యా సన్పరిధయః॥ త్రిసప్త సమిధః కృతాః॥
దేవా యద్యజ్ఞం తన్వానాః॥ అబధ్న న్పురుషం పశుమ్ ।

తా. మొదట ఆ విరాట్ పురుషుడు దేవతలను సృష్టించారు. తరువాత సృష్టి చేయగల సామర్థ్యం పొందటం కొరకు ఆ దేవతలు యజ్ఞం చేయసంకల్పించాడు. అప్పటికి భౌతిక సృష్టి కలగని కారణాన వారికి యజ్ఞద్రవ్యాలు దొరకలేదు. అందుకనే సూక్ష్మమైన విరాట్ పురుష దేహాన్ని యజ్ఞ సామాగ్రిగా భావించి సూక్ష్మయజ్ఞం చేశారు. ఆ యజ్ఞంలో వసంత ఋతువును నెయ్యిగా వాడారు. శదృతువును హవిస్సుగా వాడారు. గాయత్రి మొదలైన ఛందస్సులు ఏడు పరిధులుగానూ, (7×3=21) వాటి నుండి ఏర్పడిన ఇరవై ఒక్కంటిని సమిధలుగానూ వాడారు. బలికి పశువు లభించనందున పురుషుడినే బలి ఇచ్చారు. (ధర్మ ఉద్ధరణ కొరకు ఆ పరమ పురుషుడు భూమి మీద అవతరించడం తనను తానే ఈ ధర్మ సంస్థాపనలో బలిపెట్టుకోవడం మనకు కనిపిస్తూనే ఉన్నది.)

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాతమగ్రతః తేన దేవా అయజన్త ।
సాధ్యా ఋషయశ్చయే। తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్ ।

తా. ఈవిధంగా దేవతలు, సాధ్యులు, ఋషులు కలిసి చేసిన యజ్ఞఫలితంగా అందులో నుండి "పృషత్" అనే నేయి పుట్టింది. దాని నుండే పశువులు, గ్రామలు, ఆవులు, వేదాలు, ఛందస్సులు పుట్టాయి.

పశూగ్ం స్తాగ్ం శ్చక్రేవాయవ్యాన్ । అరణ్యాన్ గ్రామ్యా శ్చయే ।
తస్మాద్యజ్ఞాత్ సర్వహుతః । ఋచస్సామాని జజ్ఞిరే ।
ఛందాగ్ంసి జజ్ఞిరే త స్మాత్ । యజుస్త స్మాద జాయత ।
తస్మా దశ్వా అజాయంత । యేకేచో భయా దతః
గావో హ జజ్ఞిరే తస్మాత్ । తస్మాజ్జాతా అజావయః।
యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ ।
ముఖం కిమస్య కౌ బాహూ । కా వూరూ పాదా వుచ్యేతే ।
బ్రాహ్మణోఽ స్య ముఖ మాసీత్ । బాహూ రాజన్యః కృతః।

తా. ఆ తరువాత గుఱ్ఱాలు, నోటిలో పైన క్రింద దంతాలు గల గాడిదలు మొదలగు పుట్టాయి. ఆవులు, మేకలు, గుఱ్ఱాలు పుట్టాయి. తమకు గల సంకల్ప శక్తితో ఋషులు, దేవతలు, ఆ విరాట్ పురుషుడికి శరీరాన్ని సమర్పించారు. (ప్రతి యుగంలోనూ సాధకులు ఇలా సంకల్పించినప్పుడే ఆ నిరాకారుడు ఆకారంతో ఆవిర్భవిస్తున్నాడు) ఆ విరాట్ పురుషుడి ముఖం నుండి బ్రాహ్మణులు బాహువల నుండి క్షత్రియుల ఆవిర్భవించారు.

ఊరూత దస్య యద్వైశ్యః। పద్భ్యాగ్ం శూద్రో అజాయత।
చంద్రమా మనసో జాతః। చక్షోః సూర్యో అజాయత ।
ముఖా దింద్రశ్చాగ్నిశ్చ । ప్రాణా ద్వాయు రజాయత ।
నాభ్యా ఆసీ దంతరిక్షమ్ । శీర్ష్ణో ద్యౌ స్సమవర్తత ।
పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్ । తథా లోకాగ్ం అకల్పయన్ ॥

తా. తొడల నుండి వైశ్యులు, పాదాలనుండి శూద్రులు పుట్టారు. ఆయన మనస్సు నుండి చంద్రుడు పుట్టాడు. (అందుకే పూర్ణిమ అమావాస్యలు మనస్సుమీద చంద్రుడి ప్రభావం ఉంటుంది) ముఖం నుండి ఇంద్రుడు, అగ్నిపుట్టారు. (సంకల్ప శక్తిని ఇంద్రుడంటారు–ఆయన వల్లే వాక్కు ఏర్పడుతుంది. దానికి పదార్థ కారణం అగ్ని–అందుకే సుదీర్ఘంగా మాట్లాడినప్పుడు చెమటలు పోస్తాయి.) ఆయన ప్రాణాల నుండి వాయువు, నాభినుండి అంతరిక్షం ఏర్పడ్డాయి. శిరస్సునుండి స్వర్గం, పాదాల నుండి భూమి, చెవుల నుండి దిక్కులు పుట్టాయి. ఈ విధంగా లోకాలు ఏర్పడ్డాయి.

వేదాహ మేతం పురుషం మహాంతమ్ । ఆదిత్య వర్ణం తమసస్తుపారే ।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః। నామాని కృత్వాఽభివదన్ యాదస్తే ।

ధాతా పురుస్తాద్య ముదాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః
తమేవం విద్వా నమృత ఇహ భవతి । నాన్యః పన్థా అయనాయ విద్యతే ।
యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ।
తేహ నాకం మహిమాన స్సచంతే । యత్రపూర్వే సాధ్యా స్సంతిదేవాః।

తా. మహత్తు అంతంలోనివాడు (మహాత్ముడు) అయిన ఆ పరమ పురుషుడిని నేను ఎరుగుదును (ఇది ఋషి దర్శనం సర్వరూపాలు ధరించేవాడు, స్వప్రకాశుడు అయిన ఆయన దర్శనం పొందడానికి మార్గం ఈ పురుషమేధం) సూర్యకాంతితో ప్రకాశించేవాడు, అంధకారానికి (మాయకు అతీతుడు, తనకు రూపంలేకున్నా అన్ని రూపాలలోనూ సంచరించేవాడు, ధాత అయిన బ్రహ్మచేత స్తుతించబడేవాడు, ఇంద్రుడి చేత ఎరుగబడిన వాడై నాలుగు దిక్కుల ప్రసిద్ధి పొందినవాడు అయిన ఆ విరాట్ పురుషుడిని ఈ పై విధంగా ఎరిగినవాడు జ్ఞానవంతుడు; అతడు ఈ జన్మలోనే అమృతత్వాన్ని పొందుతాడు. ఇదొక్కటే మార్గం (మరొక పద్ధతి ఏదీలేదు) దేవతలు, ఋషులు యజ్ఞం (స్వార్థరహితమైన సమష్టి సంకల్పం) ద్వారా ఆ విరాట్ స్వరూపుడికి రూపం కల్పించారు. అందువల్ల ఈ యజ్ఞకర్మలే ముఖ్యమైనవి (ఆయనను తెలుసు కోవడానికి స్వార్థరహితమైన ధర్మకార్యాలే చేయాలి.) ఈ జ్ఞానాన్ని పొందినవాళ్లు పూర్వం సాధ్యులు పొందినటువంటి స్వర్గాన్ని ఈ భూలోకంలోనే పొందుతారు.

అద్భ్యస్సంభూతః పృథి వ్యై రసాచ్చ । విశ్వకర్మణ స్సమవర్తతాధి ।
తస్యత్వష్టా విదధ ద్రూప మేతి ॥ తత్పురుషస్య విశ్వ మాజాన మగ్రే ।
వేదాహ మేతం పురుషం మహాంతమ్ । ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ ।
తమేవం విద్వా నమృత ఇహ భవతి । నాన్యః పంథా విద్యతేఽయనాయ ।
ప్రజాపతిశ్చరతి గర్భే అంతః । అజాయమానో బహుధా విజాయతే ॥

తా. పృథ్వి, నారాయణుడు నీళ్ళనుండి పుట్టారు. సమర్థుడైన పరమేశ్వరుడి వల్లే ఇది జరిగింది. ఆ సృష్టికి పరమేశ్వరుడి అంశ అయిన విరాట్ పురుషుడు యజమానుడు. విశ్వకర్మ అయిన జగదీశ్వరుడు విరాట్ పురుషుడిని జగద్ రూపంతో అనుగ్రహించాడు. ఆ విరాట్ పురుషుడే ఆదిలో సమస్త ప్రపంచాన్ని సృష్టించారు. అటువంటి మహాత్ముడిని, అజ్ఞానానికి అతీతుడుగా, సూర్యప్రకాశవంతుడిగా తెలుసుకునేవారు జ్ఞానులు; అటువంటి మహాజ్ఞానులు ఈ భూలోకంలోనే అమృతతత్వాన్ని పొందుతారు. ఇంతకన్నా వేరొక మార్గం లేదు. ప్రజాపతి పుట్టుకలేనివాడైనా, ఈ బ్రహ్మాండం అంతా వ్యాపించి ఉన్నా, ఈ సృష్టిలో ఆయన అనేక రూపాలతో పుడతాడు.

తస్యధీరాః పరిజానంతి యోనిమ్ । మరీచినాం పద మిచ్ఛంతి వేధసః।
యో దేవేభ్య అతపతి । యో దేవానాం పురోహితః ।
పూర్వో యో దేవేభ్యో జాతః। నమో రుచాయ బ్రాహ్మయే। రుచం బ్రాహ్మం జనయంత।
దేవా అగ్రే త దబ్రువన్ । యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్। తస్యదేవా అసన్వశే ।

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....

హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ। అహోరాత్రే పార్శ్వే। నక్షత్రాణి రూపమ్। అశ్వినౌ వ్యాత్తమ్।
ఇష్టం మనిషాణ । అముం మనిషాణ। సర్వం మనిషాణ ॥

తా. ధీరులు ఆ ప్రజాపతిని బాగా ఎరుగుదురు. అటువంటి వారు బ్రహ్మమరీచి లాంటి పదవులను కోరుకుంటారు. (క్రమ ముక్తిమార్గంలో వారు ప్రయాణిస్తున్నారు) దేవతల పురుహితులు (దైవ సంస్కారాలను జీవులలో వృద్ధి చేసేవాడు) దేవతలకన్నా ముందే పుట్టినవాడు. దేవతల పురోభివృద్ధికి కృషి చేసేవాడు (రాక్షస గుణాలను అంతం చేయడం ద్వారా జీవుల వృద్ధికి తోడ్పడేవాడు) అయిన ఆ పరబ్రహ్మకు నమస్కారం. “ఓ పరమాత్మా! పైన చెప్పిన విధంగా తెలుసుకునే బ్రాహ్మణులకు (జ్ఞానులకు) దేవతలంతా (దైవీ గుణాలన్నీ) వశమై ఉంటారు. లజ్జాదేవి, శ్రీదేవి నీకు భార్యలు (ధనం వస్తే మదం వస్తుది. దాన్ని అదుపు చేసే జీవులను ఆదుపు చేస్తావు) నక్షత్రాలు నీ రూపం (దేదీప్యమైన అనంత సూర్యుల కాంతే నీ రూపం) అశ్వినీ దేవతలు నీ ముఖం (ఔషధాల రూపంలో నీ అనుగ్రహం భూమి మీద మాకు కనిపిస్తుంది) స్వామీ! మేము కోరుకునే జ్ఞానాన్ని ఇవ్వు, ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించు. లౌకికమైన పరలౌకికమైన మా కోరికలను తీర్చు” అంటూ దేవతలు ఆయనను ప్రార్థించారు.

ఓం తత్ సత్



శ్రీ సూక్తమ్

హరిః ఓం
హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదోమమావహ ॥

తా. జాతవేదులు (అగ్నిదేవుడు) బంగారుకాంతి, పచ్చని వర్ణము, కలిగి వెండి బంగారు నగలు ధరించినది చంద్రుడిలాగా ఆహ్లాదాన్ని కలిగించేది (చంద్ర సోదిరి కనుక) హిరణ్యరూపి అయిన లక్ష్మిని నాకొరకు ఆహ్వానించును గాక.

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనప గామినీమ్ ।
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహమ్॥

తా. వేదోత్పన్నమూ, కాంతినిచ్చే అగ్నిదేవా! ఎప్పుడు తిరిగి నన్ను విడిచిపోని లక్ష్మిని నాకు ఆవహింపచేయి. ఆమె కిరణాలవల్ల బంగారము, గోవులు, అశ్వాలు, పురుషులను (శిష్యులు, పుత్రులు, సేవకులను) నేను పొందగలను.

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీమ్।
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మా దేవీర్జుషతామ్॥

తా. గుఱ్ఱాలు పూన్చబడిన రథము మధ్యభాగంలో నిలుచున్న, ఏనుగుల ఘీంకారాల చేత మేల్కొల్పబడ్డ ప్రకాశ మానమైన శ్రీదేవిని (గజలక్ష్మిని) మేము ఉపాసిస్తాము. ఆమె మమ్ము అభిలషించి ప్రోత్సహించుగాక.

కాంసోస్మితాం హిరణ్య ప్రాకారా మార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయంతీమ్।
పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహో పహ్వయే శ్రియమ్॥

తా. శ్రీదేవి వాక్కుకు మనస్సుకు అందనిది. ఎప్పుడూ చిరునవ్వు చిలకరించేది. (అనుగ్రహించేది) బంగారు ఆవరణం కలిగింది, రస స్వరూపిణి (క్షీర సాగరం నుండి పుట్టింది, కనుక తడిసి ఉండేది అనికూడా అర్థం) జ్వాలాస్వరూపిణి (దేదీప్యంగా ప్రకాశించేది), తృప్తి రూపంలో అందరికీ సంతుష్టిని కలిగించేది. తామరపువ్వులోని వసించేది. కమలపురంగులో ప్రకాశించేది అయిన శ్రీదేవిని నాయందు ఆహ్వానించు చున్నారు.

చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీగ్ం శ్రియం లోకే దేవ జుష్టా ముదారామ్।
తాం పద్మినీమ్ ఈం శరణమహం ప్రపద్యేఽ లక్ష్మీ ర్మే నశ్యతాం త్వాం వృణే॥

